క్లుప్తంగా

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, పైలా నరసింహయ్య

పెద్దపప్పూరు: ఉమ్మడి రాష్ట్రానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. గురువారం వరదాయపల్లిలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలు తీసుకొచ్చారన్నారు. వైస్ ఎంపీపీలు రామిరెడ్డి, పప్పక కళావతి, సర్పంచు వెంకటరాముడు, సీనియర్ నాయకులు శివారెడ్డి, ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, రఘునాథరెడ్డి, స్థానిక నేతలు హుస్సేన్ పీరా, రావి వెంకటనారాయణ, స్థల దాత గంగన్న, డీలర్ ఆదినారాయణ రెడ్డి, తిరుపతయ్య, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ డెలివరీ ట్యాంకుల ఏర్పాటు



స్పాట్ డెలివరీ ట్యాంకును ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, పాలక వర్గం గురువారం చర్యలు తీసుకున్నారు. వార్డులో ఒక బోరుతో పాటు మూడు స్పాట్ డెలివరీ ట్యాంకులు కూడా ఏర్పాటు చేశారు . మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్బీ, కమిషనర్ శ్రీనివాసులు, డీఈ ఇంతియాజ్ అలీ, వార్డు కౌన్సిలర్లు వాల్మీకి శివ, ఫరూక్‌లు బోరు, స్పాట్ డెలివరీ ట్యాంకులను ప్రారంభించారు. మున్సిపల్ ఏఈలు సాయినాథ్ బాబు, రవికుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ సీనియర్ నేతకు పరామర్శ



అమరేంద్రనాథ్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: కల్లూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి సతీమణి రాధమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గురువారం కల్లూరుకు వెళ్లి అమరేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డిని పరామర్శించారు. రాధమ్మ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సాను భూతి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో రైతుకు అస్వస్థత

గుత్తి రూరల్: టి.కొత్తపల్లిలో ఓ రైతు పెద్ద వీరప్ప అనే రైతు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన పెద్ద వీరప్ప గ్రామ శివారులోని తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా కాలికి పాము కాటేసింది. తమనించిన రైతు బిగ్గరగా కేకలు వేయగా సమీప పొలాల్లో ఉన్న రైతులు వెంటనే అక్కడికి వచ్చి పామును చంపారు. రైతును గుత్తి ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు.

సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలి



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ

పుట్లూరు: సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతిపై సీఐ వేణుగోపాల్, ఎస్ఐ వెంకటప్రసాద్‌ను ఆరా తీశారు. ఫిర్యాదులు చేయడానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని, మహిళలు, విద్యార్థినులతో దిశా యాప్‌ను డౌన్లోడ్ చేయించి యాప్‌తో కలిగే లాభాలను వివరించాలని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మహిళకు ధ్రువపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, పైలా నరసింహయ్య

పెద్దపప్పూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూటూరు సచివాలయంలో 242 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జేసీ సోదరుల స్వగ్రామంలో వారి అనుచరులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని, గ్రామస్తులను పూర్తిగా విస్మరించారన్నారు. ఈ నాలుగేళ్లలో కుల,మత,రాజకీయ భేదాలు లేకుండా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పైలా నరసింహయ్య మాట్లాడుతూ ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డికి మతి పూర్తిగా భ్రమించిందన్నారు. తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుంటే జేసి తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి శవ రాజకీయాలకు తెరలేపాడన్నారు. పేదరైతులను బెదిరించి 200 ఎకరాలకు పైగా అతితక్కువ ధర చెల్లించి భూములు లాక్కున్న సంస్కృతి వారిదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రామిరెడ్డి, పప్పక కళావతి, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీటీసీ అనీల్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎర్రగుడి పెద్దిరెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, జేసీ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: చెట్నేపల్లి 1వ వార్డు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 391 మంది లబిదారులకు సర్టిఫికెట్లు, మరో 88 మందికి ఆధార్, మొబైల్ అప్డేషన్ సేవలు అందించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలత రెడ్డి, కౌన్సిలర్లు గద్దల రూతమ్మ, అరవింద బాబు, , వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దల నాగేంద్ర, నాగమణి, వీరాంజనేయులు, జగదీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: కొజ్జేపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ రామలింగమయ్య అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొజ్జేపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ధ్రువీకరణ పత్రాల కోసం 427 దరఖాస్తులు రాగా విచారించి అర్హులైన 346 మందికి అక్కడికక్కడే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు, ఈఓఆర్డీ శివాజీ రెడ్డి, లచ్చానుపల్లి సర్పంచ్ మజ్జిగ గోపాల్, ఎంపీటీసీ సుమలత, నాయకులు మహాలింగ, ప్రసాద్‌రెడ్డి, ఆర్ఐ సందీప్ పాల్గొన్నారు.

పామిడి: రామగిరి సచివాలయ ఆవరణలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు పార్వతి, లక్ష్మిదేవి, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, ఆత్మకమిటీ చైర్మన్ సోమశేఖర్, మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి, ఈఓఆర్డీ బీవీ శశికళ 133 మందికి ధ్రువపత్రాలను అందజేశారు.

యల్లనూరు: గురువారం చిలమకూరు సచివాలయం వద్ద ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన 95 ధ్రువ పత్రాలను అందజేశారు. తహసీల్దార్ సుమతి, ఏఓ రామకృష్ణుడు, కార్యదర్శి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మర్తాడు గ్రామ సచివాలయం-1,2లో అధికా రులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీ సర్ శాంతి ఆధ్వర్యంలో 422 మందికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ తేజోత్స్న, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, సర్పంచు వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎర్రమ్మ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, నాయకులు ఓబులపతి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: దిమ్మగుడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి 816 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. సచివాలయ మండల కన్వీనర్ రాజశేఖర్, డీటీ వెంకటేశ్వరమ్మ, ఆర్ఐ శ్రీనివాసులు, ఈఓఆర్డీ నాగేశ్వరశాస్త్రి, కార్యదర్శి ఉషారాణి పాల్గొన్నారు.

పుట్లూరు: చెర్లోపల్లిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. చెర్లోపల్లి, ఓబుళాపురం, దోశలేడు గ్రామాలకు చెందిన 290 మందికి ఉచితంగా ధ్రుపత్రాలను అందజేశారు. తహసీల్దార్ మోహన్‌కుమార్,ఎంపీడీఓ యోగానందరెడ్డి, సర్పంచ్ పక్కృబీ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల:కొరివిపల్లి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ యోగేశ్వరి 833 మందికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, సర్పంచ్ చింత రాధ, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, కార్యదర్శి వెంకట్రాముడు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: బొమ్మలాటపల్లి, అనంత సాగర్ కాలనీ సచివాలయం-3లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 297 మందికి ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, ఉప సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ రాజేశ్వరి, బొమ్మలాటపల్లి సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయ భాస్కర్, డీటీ ప్రతాప్‌రెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ, దయ్యాలకుంటపల్లి ఎంపీటీసీ శివారెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా జగనన్న సురక్ష కార్యక్రమం కింద ఉచితంగా సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి లబ్ధి చేకూర్చాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

వృద్ధులకు కంటి పరీక్షలు



వృద్ధులకు కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ మధుసూదనరాజు

తాడిపత్రి: ఆలూరు గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కింద గురువారం జీపీఎంఓ మధుసూదనరాజు వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 60 మందికి పరీక్షలు నిర్వహించి 9 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి ఈ నెల 10న అనంతపురం శారదానగర్‌లోని సంచార నేత్ర వైద్యశాలలో ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

తాడిపత్రి అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులు కోరారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జుబేర్, గౌరవాధ్యక్షుడు రామాంజినేయులు, కార్యదర్శి ఓబయ్య, కోశాధికారి హరికృష్ణ, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

తాడిపత్రి అర్బన్: భగత్‌సింగ్ నగర్‌లో గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సెబ్ పోలీసులు పట్టుకున్నారు.ట్రాక్టర్లను సీజ్ చేసి డ్రైవర్లు వడ్డే శ్రీనివాసులు, పెద్దారాజులను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు.

నేడు 'జగనన్న సురక్ష'

తాడిపత్రి అర్బన్: భగత్‌సింగ్ నగర్‌లో శుక్రవారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ గుర్రం రవి తెలిపారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తామన్నారు.

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ఏసీఎస్ మిల్లు కాలనీ, గుట్ట ఏరియా-2, భాగ్యనగర్-2 సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష శిబిరాలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున గురువారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు హాజరవుతారన్నారు.

అబద్ధపు హామీల ఘనత బాబుదే





సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

• ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: 2014 ఎన్నికల్లో 600 అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన తరువాత వాటిని నెరవేర్చకుండా ప్రజలను నిలువునా మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తెలిపారు. గురువారం ధర్మాపురం, కరిడికొండ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్దకూ వెళ్లి గత నాలుగేళ్లలో ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చాక 99 శాతాం హామీలు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ఏర్పాటుకు నిధులు లేవని చంద్రబాబు చెప్పారన్నారు. అదే సీఎం జగన్ రాష్ట్రంలో 15 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతోపాటు ఈ ఏడాది ఐదు మెడికల్ కళాశాలల్లో అడ్మిషన్లు సైతం ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో అదే ఆదాయం, అవే వనరులు, అదే బడ్జెట్‌తో సీఎం జగన్ అన్నీ చేస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు అవుతోందని టీడీపీ, ఎల్లో మీడియా గగ్గోలు పెడుతూ విషం చిమ్ముతున్నాయని అయితే సీఎం జగన్ రాష్ట్రంలో ఆస్తులు సమకూరుస్తూ, ఆదాయం పెంచే దిశగా ముందుకు వెళ్తున్నారన్నారు. గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మునిస్వామి అనే వ్యక్తికి ఎమ్మెల్యే వైవీఆర్ ఆర్థిక సాయం అందించారు. మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు మక్కెల చంద్ర, కర్లకుంట రమేష్‌బాబు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్, స్థానిక నాయకులు సురేష్, సూరి, శ్రీకాంత్, శ్రీనివాసులు, రంగారెడ్డి, రమేష్, కరిడికొండలో మునగాల శివశంకర్, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు క్రషర్ మధు, ప్రవీణ్, గురుప్రసాద్ యాదవ్, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమాభివృద్ధి : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: ప్రతి గడపకూ సంక్షేమాభివృద్ధిని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. గురువారం చిన్నమట్లగొంది గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. వారు మాట్లాడుతూ జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు. గడప గడపకు వెళ్లుతుంటే వారికి అందిన సంక్షేమ ఫలాలు గురించి సంతోషంతో చెబుతున్నారన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యరంగాలకు పెద్ద పీట వేయడం ద్వారా జగనన్న పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ నగేష్, చెన్నకేశవులు, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధం వేడుకలు



అలంకరణలో ఖాద్రీ సమాధి

బుక్కరాయసముద్రం:ములసమ్మ కట్ట వద్ద వెలసిన హజరత్ సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్ షా ఖాద్రీ దర్గాలో గంధం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే దర్గా ప్రాంతాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి 7.30 గంటలకు అనంతపురం పాతవూరు హాజీ మహబూబ్ సాబ్ ఇంటి నుంచి గంధం పూల పల్లకి ఫకీర్ల జల్సాలతో ఊరేగింపుగా చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. దర్గాలో బనగానపల్లెకు చెందిన హజరత్ సయద్యద్ షా అహ్మద్ బాద్ షా ఖాద్రీ స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేపట్టారు.

బెల్లం ఊట ధ్వంసం

పామిడి: రామగిరి ఎగువతండాలో నాటుసారా స్థావరాలపై గురువారం గుత్తి సెబ్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా సెబ్ సీఐ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.

నార్పల బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎంగా నాగేష్

నార్పల: స్థానిక బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎంగా నాగేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా రవికుమార్ విధుల్లో చేరారు.

బహుమతుల అందజేత



విద్యార్థిని నగదు అందిస్తున్న పెన్షనర్లు

తాడిపత్రి అర్బన్: పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం టెన్త్‌లో ప్రతిభచాటిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు యాస్మిన్‌కు రూ.8 వేలు, రుయానాకు రూ.6 వేలు నగదు అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి లక్ష్మినారాయణరెడ్డి, పెన్షనర్లు వీరారెడ్డి, సేతు, వెంకట్రామయ్య, పాఠశాల హెచ్‌ఎం నాగరాజు పాల్గొన్నారు.

కాలువ పూడికతీత

పామిడి:గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి చొరవతో చెత్తాచెదారంతో పూడుకు పోయిన గంగిరెడ్డి కాలువ పూడీకతీతకు మంగళవారం శ్రీకారం చుట్టారు. గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ 4వ వార్డు ఇన్‌చార్జ్ ఈశ్వర్‌రెడ్డి దగ్గరుండి జేసీబీతో కాలువ పూడికతీత పనులు చేయించారు.

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పరిశీలన

అనంతపురం క్రైం: సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. సీఎం జిల్లా పర్యటన సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ పరికరాలు, మందులు, తదితర వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్ఎంఓ డాక్టర్ వైవీ రావు, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య కుమార్ పాల్గొన్నారు.

సంకష్టహర చతుర్థి వేడుకలు

అనంతపురం కల్చరల్: సంకష్టహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడికి ప్రీతిపాత్రమైన గురువారం సంకష్టహర చతుర్థి రావడంతో గీతామందిరం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం అభిషేకాలు, అర్చనలు రాత్రి విశేష అలంకార సేవలు, సామూహిక వ్రతాలు జరిగాయి. ప్రధాన అర్చకులు రాఘవేంద్ర ప్రసాద్, భరత్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా సహస్ర మోదకాలను సమర్పించారు.

ఉద్యోగ కల్పనే లక్ష్యం



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

గుంతకల్లు రూరల్: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎస్ఎస్‌జీఎస్ కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఆన్‌సెట్ టెక్నాలజీస్ చెన్నై, టెలీ ఫార్మార్మెస్స్ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్‌మేళాలో 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికకావడంతో వారిని కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గోపాల్ అభినందించారు.

ప్రతి రైతూ శాస్త్రవేత్త కావాలి



ఊబిచెర్లలో విత్తన శుద్ధి చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

గుత్తి రూరల్: సమగ్ర పంటల సాగులో రైతులను నిష్ణాతులను చేసి ప్రతి రైతును ఓ శాస్త్రవేత్త చేయడమే తమ లక్ష్యమని మండల వ్యవసాయాధికారి ముస్తాక్ అహ్మద్, ఆత్మ బీటీఎం లావణ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పొలంలో ప్రధాన పంటగా వేరుశనగ, ఎర పంటగా మినుము, పెసర, అలసంద, రక్షక పంటగా సజ్జ, అక్కిడి పంటగా కంది వేశారు. అన్ని విత్తనాలను టీవీ, జీవామృతంతో విత్తన శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఏఓ ముస్తాక్ మాట్లాడుతూ ప్రతి రైతును శాస్త్రీయంగా, ఆర్థికంగా ఎదిగేలా చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశమన్నారు. నిర్ణయాత్మక శక్తిని పెంచి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడం, పర్యావరణ పరిరక్షణ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు వివరిస్తామన్నారు. పొలంబడి కార్యక్రమం 14 వారాల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అగ్రీ అడ్వైజరీ చైర్మన్ రామరంగారెడ్డి, సర్పంచ్ చిదంబరి, వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ, ఎంపీఈఓ నాగవేణి, రైతు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, పైలా నరసింహయ్య.



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తాడిపత్రి అర్బన్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ భారత ప్రజలకు లభించిన అమూల్యరత్నం అని కొనియాడారు. అంబేడ్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్లను అమలు పరచరిన ఘనత డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగరాజు, రామ్‌శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు గురుశంకర్, శివ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

యాడికి:మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద గురువారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పుల్లయ్య, నాయకులు నరసింహులు, సూర్యుడు, రామాంజనేయులు, పుల్లయ్య, వెంకటరాముడు, ఓబులేసు, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడండి

గుత్తి రూరల్: మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామ పంచాయతీలలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విమోచన సమితి నాయకులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. గురువారం పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఏఈ మంజునాథ్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి తాగునీటి సమస్యకు సంబంధించి అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. బసినేపల్లిలో ఇంటింటికి కుళాయితో పాటుగా నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. నాయకులు కాశీరావు, గురుశంకర్, జ్ఞానేశ్వర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కుక్కలకు రేబీస్ వ్యాక్సిన్

గుత్తి: పట్టణంలోని పశువైద్యశాలలో గురువారం జూనోసిస్ డే సందర్భంగా ఉచితంగా కుక్కలకు యాంటీ రేబీస్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల ఏడీ డాక్టర్ భారతి 65 శునకాలకు రేబీస్ వ్యాక్సిన్ వేశారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ మారుతి, ట్రైనీస్ నాగార్జున, భారత్, కార్తీక్ , సిబ్బంది పాల్గొన్నారు.